ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 28-08-2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. డిసెంబర్ 9 కల్లా సచివాలయం లో తెలంగాణా తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
2. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద తెలంగాణలో జహిరాబాద్ తో సహా 12 నూతన గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.
3. రాష్ట్రంలో చెరువుల ఆక్రమణపై శ్వేతపత్రం సమర్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ్యుడు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
4. నిన్న ఢిల్లీలో తీహార్ జైలు నుంచి విడుదలైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈ సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు.

సిఎం స్టాట్యూ

హైదరాబాద్ సచివాలయం ప్రాంగణంలో డిసెంబర్ 9 వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ నేత సోనియాగాంధీ

జన్మదినం 2009 డిసెంబర్ 9న నాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. ఈరోజు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ స్థాపనకు పునాది వేసిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పదేళ్ళ పరిపాలనలో 22 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం స్థాపనకు ఒక కోటి రూపాయలు కూడా కేటాయించలేదని విమర్శించారు. ఈ నాటి శంకుస్థాపన వేద పండితుల సలహా మేరకు జరిగిందని చెప్పారు. దేశ కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ట్యాంక్ బండ్ మీద లేదని అంటూ రేవంత్ రెడ్డి సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు

మిడ్ డే

హైడ్రా

చెరువుల ఆక్రమణల తొలగింపు చర్యలను  హైదరాబాద్ విపత్తు నిర్వహణ ఆస్తుల పరిరక్షణ సంస్థ హైడ్రా కొనసాగిస్తుందని ఈ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించే ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  స్పష్టం చేసారు. చెరువుల వెంబడి ఫాంహౌస్ లు కట్టుకున్న అనేక మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు మురుగు నీటిని ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి వదులుతున్నారని అన్నారు. హైదరాబాద్ లో ఈ రోజు ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.... చెరువుల ఎఫ్ టి ఎల్ లు, బఫర్ జోన్లలనుంచి నిర్మించిన ఫాంహౌస్ లనుంచి విడుదల చేసే

మురుగు నీటిని ప్రజలు తాగవలిసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఆక్రమణదారులు ఏ పార్టీ వారైన ఉపేక్షించేది లేదని అన్నారు. ఎస్ డి పి

కేబినేట్

దేశ పారిశ్రామిక చిత్రపటాన్ని మార్చి వేసే ఉద్దేశంతో జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద తెలంగాణలో జహీరాబాద్ తో సహా 12 నూతన గ్రీన్ ఫీల్డ్ పారిశ్రామిక స్మార్ట్ సిటీల అభివృద్ధికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త ఢిల్లీలో ఈరోజు కేబినేట్ సమావేశం తరువాత కేంద్ర సమాచారప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులతో మాట్లాడుతూ.. ఈ పారిశ్రామి క ప్రాంతాలలో ఉమ్మడి అంచనా పెట్టుబడి, 28 వేల 602 కోట్ల రూపాయలని చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. ఎన్ ఎస్ డి

సిపిఐ

చెరువుల ఆక్రమణలపై ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని CPI రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనం నేని సాంభశివరావు డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. హైడ్రా కమీషనర్ రంగనాథ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అక్రమ కట్టడాలకు అనుమతినిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. చెరువుల పునరుద్ధరణ జరగాలన్నారు. హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు

ఆక్రమణాలకు గురయ్యాయో జాబితాను హైడ్రా విడుదల చేయాలని సూచించారు. హైడ్రా తో ఆక్రమణదారులు భయపడాలన్న సాంబశివరావు, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు  అర్షులు అందరికీ పంట రుణమాఫీ చేయాలని సెప్టెంబర్ 17 ను అధికారికంగా హైదరాబాద్ విమోచన దినంగా గుర్తించాలని  కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాంబశివరావు డిమాండ్ చేసారు.

మిడ్ డే

హనుమకొండ జిల్లా

వరంగల్ చారిత్రక వారసత్వ నగరం అని,  కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా ఈ నగరానికి ఘనమైన చరిత్ర ఉన్నదని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని  కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు, పార్కులు, స్మార్ట్ సిటీ, జాతీయ రహదారులు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, విపత్తుల నిర్వహణ సమయంలో చర్యలు తదితర  అంశాల కోసం వినియోగిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తదితర శాఖల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య  రాష్ట్ర గవర్నర్ కు వివరించారు.

పిటిసి

రాజన్న సిరిసిల్ల జిల్లా

రాష్ట్రంలో సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయనున్నట్టు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో 300 MTS గోదాం, PACS ఆన్లైన్ సర్వీస్ డిజిటల్ సేవా కామన్ సర్వీస్ సెంటర్ ను, కేడిసిసి వేములవాడ శాఖ నూతన భవనాన్ని, బ్యాంక్ ఏటిఎం ను పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

పిటిసి

గవర్నర్

అంతకుముందు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు ములుగు ఏరియా ఆస్పత్రిని సందర్శించి ములుగు అటవీ ప్రాంతంలో పాముకాటుకు గురైన గ్రే హౌండ్ కానిస్టేబుల్ గుండ ప్రశాంత్ ను పరామర్శించారు. గవర్నర్ వెంట గిరిజిన సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ తదితరులు ఉన్నారు. ప్రశాంత్ కు మంచి వైద్యం అందించాలని గవర్నర్ డాక్టర్ ల ను కోరారు.

పిటిసి హన్మకొండ

వుమెన్ స్కిల్

కార్మిక శక్తిలో మహిళలు భాగస్వామ్యం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక శాఖ కార్యదర్శి అతుల్ కుమార్ తివారీ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు యువతులు, మహిళల సాధికారతపై జరిగిన అవగాహనా శిబిరంలో ఆయన మాట్లాడుతూ... మహిళలకు నైపుణ్య అభివృద్ధి ఎంతో అవసరమని అన్నారు. పరిమిత శిక్షణ, విద్య, సామాజిక ఆర్థిక  అడ్డంకులు, ఆర్థిక అవకాశాల వంటి సవాళ్ళను పరిష్కరించేందుకు నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామిక శాఖ , మహిళలు , శిషు అభివృద్ధి మంత్రిత్వ శాఖలు ఒక ఒప్పందం పై సంతకం చేశాయని చెప్పారు.

ఎన్ ఎస్ డి

కవిత రిపైజ్డ్

ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో నిందితురాలుగా ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేశాక, ఆమె ఈ సాయంత్రం హైదరాబాద్ చేరుకుంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆమెకు స్వాగతం పలికారు. ఆమె వెంట భర్త, సోదరుడు తారక రామారావు తదితరులు ఉన్నారు. కాగా నిన్న జైలు నుంచి విడుదలైన కవిత ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో బస చేశారు. తన అరెస్టు చట్టవిరుద్ధమని కవిత అంటూ తన అక్రమ అరెస్టు పై రాజకీయంగా, చట్టబద్ధంగా పోరాడుతానన్నారు.

డెస్క్

కెటిఆర్

బిఆర్ఎస్, బిజెపి మధ్య లోపాయకార ఒప్పందం వల్లే ఎమ్మెల్సీ కవితకు బెయిలు లభించిందని  కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనల పట్ల బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేసారు. నిరాధారమైన ప్రకటనలు చేసి రాజకీయ లబ్ధి పొందడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శిస్తున్నారు. బిజెపితో కుమ్మక్కైతేనే  కవితకు బెయిలు వచ్చిందని అంటే నేషనల్ హెరాల్డ్ కేసులో 2015 డిసెంబర్ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కి బెయిల్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

డెస్క్

సమ్మిట్

జాతీయ భౌతిక భద్రతా శిఖరాగ్ర సదస్సు 2024 ఈ నెల 30 వ తేదీ నుంచి హైదరాబాద్ లో జరుగుతుందని హైదరాబాద్ నగర భద్రతా మండలి హెచ్ సి ఎస్ సి ప్రకటించింది. డిజిటల్ యుగంలో భౌతిక భద్రత పరిణామాత్మక అంశాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయి. సురక్షితమైన, భద్రత కలిగిన సమాజం కోసం చైతన్యవంతంగా ఉండాలని ప్రజలకు తెలియజెప్పే లక్ష్యం పై దృష్టి సారిస్తూ ఈ సదస్సు సాగుతుంది.

పిఎన్

సిర్పూర్ కాగజ్ నగర్ - ఉద్యోగుల దీక్ష మద్దతు

సమగ్ర శిక్షా ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చేసిన నిరసన ర్యాలీకి , కలక్టరేట్ ఎదుట నిర్వహించిన ఒకరోజు దీక్షకు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ గతంలో వరంగల్ దీక్షలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలాగే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

పిటిసి

పెద్దపల్లి జిల్లా

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, తీవ్రవాదుల కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా నివారించాలని తెలిపారు. ఫిజికల్ ఫిట్‌నెస్, ఆయుధ వినియోగం, అంబుష్, వెహికల్ అంబుష్, టాక్టికల్ మూమెంట్, పోలీస్ స్టేషన్ పరిధిలో ని ప్రాంతం మ్యాప్ పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని అన్నారు.

పీటీసీ.

ఆసిఫాబాద్

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆసిఫాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి కోరారు. ఈరోజు  జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, రికార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు.   పిటిసి



**CM-STATUE:** Chief Minister Revanth Reddy announced today that the Telangana Talli (Mother) statue will be unveiled at State Secretariate on December 9. He said the process of the separate Statehood started on December 9, 2009 and the birthday of Congress leader Sonia Gandhi, who played a crucial role in the creation of Telangana, fell on that day. Speaking after laying the foundation stone for the Telangana Talli statue at the Secretariat, Chief Minister criticized the previous BRS government, stating that despite spending nearly 22 lakh crore rupees during its 10-year rule, it did not allocate even 1 crore rupees for the installation of the Telangana Talli statue. He added that the decision to lay the foundation stone was taken by Vedic scholars. mentioning the absence of a statue of former Prime Minister Rajiv Gandhi on Tank Bund, who sacrificed his life for the country. In response, the government decided to install a statue of Rajiv Gandhi in front of the Secretariat, alongside the Telangana Talli statue, to honour his contribution. The CM reiterated the government's commitment to reflecting

Telangana's culture through the installation of the Telangana Talli statue, which is being designed by the JNTU Fine Arts Department. MIDDAY 16

**SUMMIT:** Hyderabad City Security Council (HCSC) today announced the upcoming National Physical Security Summit 2024. The Evolutionary Aspects of Physical Security in the digital era, a flagship event focused on an aim of sensitising the citizens towards enhanced consciousness for a safe and secure society. An official logo for Physical Security Forum, which is one of Active Forums of our Hyderabad City Security Council was unveiled by City Police Commissioner Sreenivasa Reddy. The summit will feature a series of panel discussions that delved into the rapidly changing landscape of physical security.PN8

**KTR:** Bharat Rashtra Samithi (BRS) Working President KT Rama Rao (KTR) expressed anger over Congress leaders' claims that MLC Kavitha received bail due to a collusion between BRS and the BJP. In a statement today, he criticized Congress leaders for attempting to gain political mileage by making baseless statements. He pointed out that if MLC Kavitha's bail was due to collusion with the BJP, then what explains the bail granted to Sonia Gandhi and Rahul Gandhi in December 2015 in the National Herald case. PN 6

**CPI:** Communist Party of India (CPI) State Unit Secretary and MLA Kunamneni Sambasiva Rao today demanded a 'white paper' on the encroachment of ponds across the State. Addressing the media at the party office in Himayathnagar, Sambasiva Rao praised HYDRA Commissioner Ranganth for his efforts but demanded strict action against the officials who granted permissions for the illegal structures. He also urged HYDRA to release a list of all encroached ponds within the twin cities of Hyderabad and Secunderabad. The CPI State secretary demanded Congress government fulfil its election promise to waive off loans for everyone without conditions. He also demanded that the Congress government officially recognize September 17 as Hyderabad Liberation Day. MIDDAY 10

**WOMEN SKILL**:Skill Development and Entrepreneurship Union Secretary Atul Kumar Tiwari has said that the participation of women in workforce plays a crucial role in the growth of the country's economy. While addressing the orientation session of the workshop on Empowering Adolescent Girls and Women in New Delhi today, Tiwari emphasized the need for women's skill development. He said, Skill Development and Entrepreneurship Ministry and Women and Child Development Ministry have signed a memorandum of understanding (MoU) to address the challenges like limited training, education, socio-economic constraints, and economic opportunities. Women and Child Development Secretary, Anil Malik informed that in the pilot phase, around four thousand women will be trained from across nineteen states for three months. The primary focus of the initiative is to increase female participation, improve livelihoods, and foster entrepreneurial skills and self-sufficiency. NSD 13

**CABINET**:Union Cabinet has approved twelve new greenfield industrial smart cities including one at Zaheerabad in Telangana under National Industrial Corridor Development Programme to transform country's industrial landscape. Addressing media after Cabinet meeting in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said the combined estimated investment in these industrial area will be 28 thousand 602 crore rupees. He said these projects will create ten lakh direct and up to 30 lakh indirect jobs. NSD 7

**KAVITHA:** BRS MLC K Kavitha who was released from Tihar jail in New Delhi after the Supreme Court granted her bail in corruption and money laundering cases in the Delhi excise policy scam, will reach Hyderabad this evening. She will be welcomed at the Rajiv Gandhi International airport by BRS cadre. Kavitha stayed at the party office in Delhi yesterday night soon after her release. Terming her arrest as 'illegal', Kavitha said that the BRS and KCR team is "unbreakable" and vowed to fight on politically and legally. The 46-year-old leader was visibly emotional as she was greeted by her husband, children and her brother and BRS working president K T Rama Rao. DESK 9

**GOVERNOR:** Governor Jishnu Dev Varma today visited greyhound constable Gundla Prashant, who is being treated at Mulugu Area Hospital after being bitten by a snake in Mulugu forest area yesterday. The Governor, who was accompanied by Tribal Welfare Minister Danasari Anasuya and District Collector TS Diwakara, inquired about his health and asked the doctors to provide better treatment. In the wake of the governor's visit, the authorities have preemptively deployed security forces, including greyhounds to prevent any untoward incident. Prashant was engaged in a combing operation in the forest area, when a snake bit him. Later the Governor reached Hanumakonda district where he was received by Revenue Minister Ponguleti Srinivas Reddy, mayor Sudharani, Collector Pravinya and other district officials. The collector later gave a presentation about district at the Collectorate. PTC/HNK/MULGU 12

**HYDRAA:** Chief Minister Revanth Reddy has asserted that the Hyderabad Disaster Response and Assets Protection Agency (HYDRAA) will continue its drive to clear encroachments on water bodies and "the Government is in no mood to spare those found guilty. He said that several celebrities and political leaders who constructed their farm houses were draining the sewerage water into Osmansagar and Himayatasagar. In a freewheeling interaction with media persons in Hyderabad today, the Chief Minister asked whether the people should drink sewer water which is being let in Osmansagar and Himayathsagar lakes by constructing farm houses on FTL and on buffer zones. The authority would not consider the political affiliations of owners of the farm houses built in breach of rules during the demolition drive, he said. He recalled that the first farm house demolished belonged to former Congress MP M.M. Pallam Raju. SDP 12

**ADD CABINET:**Union Cabinet also approved proposal for conduct of e-auctions for 730 Private FM channels in 234 new cities. The move aims to boost

local content in mother tongue and create new employment opportunities. Minister Ashwini Vaishnaw said, the Cabinet decision will take the FM radio to uncovered tier 2 and tier 3 cities. He said, this projects will focus on local talent. NSD

**REV.KAVITHA :** BRS MLC K Kavitha who was released from Tihar jail in New Delhi after the Supreme Court granted her bail in corruption and money laundering cases in the Delhi excise policy scam, **reached** Hyderabad this evening. She was welcomed at the Rajiv Gandhi International airport by BRS cadre. Along with Kavitha her husband and brother Taraka Rama Rao were there. Kavitha stayed at the party office in Delhi yesterday night soon after her release. Terming her arrest as 'illegal', Kavitha said that the BRS and KCR team is "unbreakable" and vowed to fight on politically and legally. The 46-year-old leader was visibly emotional as she was greeted by her husband, children and her brother and BRS working president K T Rama Rao after release from jail. DESK 9

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy announces Telangana Talli (Mother) statue will be unveiled at State Secretariat on December 9.
2. Union Cabinet approves twelve new Greenfield industrial smart cities including one at Zaheerabad in Telangana under National Industrial Corridor Development Programme.
3. CPI State Unit Secretary and MLA Kunamneni Sambasiva Rao demands a 'white paper' on the encroachment of ponds across the State.
4. BRS MLC K Kavitha released from Tihar jail in New Delhi reach Hyderabad this evening.

**ORDER**

CM STATUE – HYDRAA – CABINET – ADD CABINET – GOVERNOR – CPI

-**BREAK**

WOMEN SKILL – SUMMIT – REV. KAVITHA – KTR – OTHER ITEMS IF ANY….